WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 10 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 164
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఓబుళాపురం మైనింగ్ కేసుపై హైకోర్టు విచారణ

తదుపరి విచారణ నేటికి వాయిదా
శ్రీలక్ష్మి పాత్రపైనా నేడు మరోమారు విచారణ

హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సిబిఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు

మిగతా 2 లో..



## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

భారీగా పెరిగిన పాస్ ధరలు

హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం

మిగతా 2 లో..

# ఆమోదం పొందాకే..

## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యుసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్‌రావు వాగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి
- మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీష్‌రావు భేటీ
- కమిషన్ విచారణ అంశాలపై ఇరువురి చర్చ



హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం

మిగతా 2 లో..

## ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి చాన్స్ !?

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు..
శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం
అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సీఎం

హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేఛ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో

మిగతా 2 లో..





## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

## గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది

### సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి

సూర్యాపేట,జూన్9(సాక్ష్యం): గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి

మిగతా 3 లో..

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్‌చేసిన నీచుడు
ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబం కౌన్సిలింగ్
కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణ

విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు

ట్యాపింగ్‌తో సంబంధం లేదని ప్రభాకర్‌రావు వెల్లడి!?



హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ చేపట్టారు. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ పక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ విచారణ జరిగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది. మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్‌ను

మిగతా 2 లో..

## మోదీ 11ఏళ్ల పాలన స్వర్ణయుగం

ఆర్థిక పునరుద్ధరణ, జాతీయ భద్రతకు పెద్దపీట

స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,జూన్9(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని,

మిగతా 3 లో..

## అసంతృప్తి జ్వాలలు

- మల్‌రెడ్డికి బుజ్జగింపులు
- పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు
- సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా
- నేడు బోధన్ బంద్‌కు పిలుపు



రంగారెడ్డి,జూన్9(సాక్ష్యం): మంత్రివర్గ విస్తరణలో చోటు- దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్

మిగతా 2 లో..



## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీలు

- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి
- కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్,జూన్9(సాక్ష్యం): అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలా వస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే

మిగతా 3 లో..

# సంపాదకీయం

## స్కూళ్లు తెరిచే వేళ నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫీజులు వసేలు చేసేసుకున్నాయి.లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

## ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి చాన్స్ !?

మొదటిపేజీ తరువాయి..

చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశు సంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

## ఆమోదం పొందాకే..

మొదటిపేజీ తరువాయి..

సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన హరీష్ రావు.. కేసీఆర్‌ను కలిశారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, హరీష్ రావు ఇచ్చిన సమాధానాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు- సమాచారం. ఎల్లుండి కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరుకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా హాజరైనట్టు- సమాచారం. మరోవైపు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు సైతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ముందు ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు- విచారణ జరగగా.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కమిషన్ మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి దానికి హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై ప్రధానంగా కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు- తెలుస్తోంది. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్ రావు చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలో జూన్ 11న కేసీఆర్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. ప్రాజెక్టు ఆరంభం నుంచి తీసుకున్న నిర్ణయాలు, అంచనాలు, అనుబంధ అభివృద్ధి అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్టు- తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణ

మొదటిపేజీ తరువాయి..

షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్ రావు సిట్ విచారణ ముగిసింది. సోమవారం విచారణకు వచ్చిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు విచారించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు- కేసుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రభాకర్ రావును ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. మళ్లీ జూన్ 11న విచారణకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించారు సిట్ అధికారులు. మీరు, ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురు తరచుగా ఎందుకు భేటీ- అయ్యేవారు..? శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబీతో సంబంధాలే ఏంటి..? అని పోలీసులు ప్రభాకర్ రావును ప్రశ్నించారు. ప్రభాకర్ రావు మాత్రం తన అఫిడవిట్ లోని అంశాలనే తిరిగి చెప్పినట్లు- తెలిసింది. అసలు తనకు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధమే లేదని.. ఆధారాలు ఉంటే చూపించాలని ఇన్విస్టిగేషన్ ఆఫీసర్లనే ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు- ఆయనపై ఆరోపణలున్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ ఆయనను విచారించింది. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు- ప్రభాకర్ రావుపై ఆరోపణలున్నాయి.



## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జిల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారుఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు.

కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## ఓబుళాపురం మైనింగ్ కేసుపై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సిబిఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సిబిఐ కోర్టు తీర్పు వెలువరించిందని కోర్టుకు వెల్లడించారు. కేసు విచా రణ సందర్భంలో గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు- జైలు శిక్ష అనుభవించినట్లు- వారి తరపు న్యాయవాదులు కోర్టుకు చెప్పా రు. నేరాలకు పాల్పడినందుకే సిబిఐ కోర్టు శిక్ష వేసిందని సిబిఐ తరపు న్యాయవాది వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదు పరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మిపై తెలంగాణ హైకోర్టు మంగళవారం మరోసారి విచారణ చేపట్టనుంది. 2022లో సిబిఐ సమర్పించిన ఆధారాలు సరిపోవని పేర్కొంటూ తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేసి, ఆమెను కేసు నుంచి డిశ్చా ర్జ్ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీం హైకోర్టు తీర్పును పక్కన పెట్టి, శ్రీలక్ష్మి పాత్రపై మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలని గత మేలో సిబిఐని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై మరోసారి మంగళవారం విచారణ చేపట్టనుంది. ఈ విచారణలో ఆమె నేర ప్రమేయం ఉందా? లేదా? అని నిర్ధారించి, సరైన ఆధారాలుంటే శిక్ష ఖరారు చేసే అవకాశం ఉంది.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## అసంతృప్తి జ్వాలలు

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలు ఎవరూ నిరుత్సహానికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీప్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం వద్ద వేడుకలు

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
హిందూ సామాజ్య నిర్మాణకర్తగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నిలుస్తారని, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానికి హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతీక అని మోహనకృష్ణ భార్గవ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కూడలిలోని శివాజీ చౌక్ వద్దగల శివాజీ విగ్రహం వద్ద హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, వీర శివాజీ, భారత్ మాతాకీ జై అంటూ హిందూ ఏకతా నినాదాలు చేసారు. విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, రాఖేష్, మాస రాజు, అంబటి బాలరాజు, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి రోజున శివాజీ మహారాజ్ క్షత్రియులందరికీ అధిపతిగా, హిందూ సామ్రాజ్య నిర్మాణ కర్తగా, సనాతన ధర్మ పరిరక్షకుడిగా, ఛత్రపతిగా బిరుదాంకితుడై పట్టాభిషిక్తుడు అయ్యారని. నాటి నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం ఈ తిథిని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు.



కిరాతక పాశ్చాత్య పాలకుల నుండి విముక్తికి, మన దేశం, స్వరాజ్యం, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానానికి సంకేతమని, హిందువుల సంఘటిత శక్తికి, చైతన్యానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుందని అన్నారు. పాశం శ్రీశైలం మాట్లాడుతూ మన పూర్వీకుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటికి హిందువుల ఉనికికి కారణమని, ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందువులకు నిత్యస్మరణీయుడని, హిందూ సామ్రాజ్య నిర్మాణంలో ఆయన కృషిని కొనియాడారు.వారి స్ఫూర్తిగా హిందూ సమాజ నిర్మాణానికి కృషిచేయలని అన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి !

### టి యు డబ్ల్యు జే (ఐ జే యు) డిమాండ్

సంగారెడ్డి, సాక్ష్యం:
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని ( టి యు డబ్ల్యు జే ఐ జే యు) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు ఈ మేరకు సోమవారం నాడు సంగారెడ్డిలో డిఈఓ వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ యూనియన్



రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ,ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో చాలామంది జర్నలిస్టులు తమ కుటుంబాన్ని కూడా పట్టించుకోవడంలేదని అన్నారు పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం ద్వారా ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందించాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించాలని డీఈఓ ను కోరారు గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థలవారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు ఈసారి ఆ విధంగా కాకుండా కచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు దీనికి డీఈఓ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్నలిస్టుల సంఘ నాయకుడు ఆరిఫ్, సీనియర్ జర్నలిస్టులు రవి ,పరంజ్యోతి నాగరాజుగౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ జూన్ 9 (సాక్ష్యం)
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మునగాల, మోతే,



నడిగూడెం, చిలుకూరు మండలాలకు సంబంధించిన రూ. 76.93 లక్షల విలువైన 244 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఆశా కిరణం అన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, సంతోష్ రెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ జూన్ 9 (సాక్ష్యం)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 టి2003 బ్యాచ్(8టి10)పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ్మరలో నిర్వహించారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు సేకు వెంకటేశ్వర్లు ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. సేకు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, నియమ నిబద్ధతతో చదువుకొని, అందరూ వివిధ రంగాలలో స్థిరపడటం, వారిని ఇలా కలుసుకోవడం, ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆనాటి ఉపాధ్యాయులు సంగమేశ్వర ప్రసాద్, రమేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు. నరేష్ ,వీరబాబు, రఫీ, సీతారామయ్య ,రాముడు, మస్తాన్, రమేష్ ,ప్రసాద్, సత్యనారాయణమూర్తి, మాధవరెడ్డి, రాంబాబు, కిరణ్, గురుస్వామి, వీరబాబు, రాజా, స్వామి ,నరేష్ ,వీరయ్య, శ్రీకాంత్, రజిని, లక్ష్మీకుమారి, రాజశ్రీ, నూర్జహాన్ ,కవిత, హరిప్రా, సుజాత కోటమ్మ, అరుణ, రజిత సునీత సరిత, ఇంద్రాణి పాల్గొన్నారు.



## సీకేఎం హాస్పిటల్‌ను సందర్శించిన కలెక్టర్ డైట్ నిర్వహణ తీరుపై ఆగ్రహం

వరంగల్ జూన్09( సాక్ష్యం న్యూస్) :
వరంగల్ సీకేఎం హాస్పిటల్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



సందర్శించారు. సోమవారం హాస్పిటల్ నిర్వహిస్తున్న పలు పనులను ఆమె పరిశీలించారు. ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ నిర్మాణ పనులను, శానిటేషన్ నిర్వహణ పనులను త్వరగా పూర్తి చేయాలని వైద్యాధికారులు ఆదేశించారు. అనంతరం ఆపరేషన్ థియేటరు, ఐసీయూ విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళలకు అందిస్తున్న డైట్ తీరుపై కలెక్టర్ సత్య శారద తీవ్రంగా మండిపడ్డారు. అసలు డైటీషియన్, వైద్యుల సూచనలు లేకుండా ఇష్టారీతిన భోజనం అందించడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.డైట్ నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారం తో సాయంత్రం కలెక్టరేట్ కి రావాలని అధికారులను ఆదేశించారు. నవజాత శిశువుల వార్డు ను పరిశీలించి పిల్లల సంఖ్య, అందుతున్న సేవల వివరాల రికార్డు లను పరిశీలించారు. పారామెడికల్ టెస్టుల కోసం ప్రైవేట్ సెంటర్స్ ను ఆశ్రయించకుండా, వెంటనే పారా మెడికల్ టెస్టులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా స్వశక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సీకేఎం హాస్పిటల్ ఆర్. ఎం. ఓ డా. మురళి, వైద్యాధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 9 జూన్:
నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం, జిల్లాలోని మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామం భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. ఈ రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### రాజకీయంగా ఎదిగినప్పుడే బీసీలకు గుర్తింపు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 9 జూన్:
బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులు 15 లక్షలు వెచ్చించి నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు. కాంగ్రెస్ చేపట్టిన



బీసీ కులగణన ను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లానని త్వరలో ఆ సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వీర్నల సత్యనారాయణ,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వద్దే కృష్ణ,మాజీ ఎంపీటీసీ మహేష్,నీరుడి కృష్ణ, నర్సింలు,అశోక్,అన్వర్ పటేల్,మహేష్, శ్రీనివాస్, జాకీ, మల్లేష్, నర్సింలు, కాంగ్రెస్ శ్రేణులు,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ లో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బొల్లారం జూన్ 9 (సాక్ష్యం న్యూస్)
బొల్లారం డివిజన్లోని కౌకుర్ లో ఫార్చ్యున్ ఎన్ క్లేవ్ లో డ్రైనేజీ అవుట్లెట్ లేకపోవడంతో ప్రతిరోజు డ్రైనేజీ నీరు రోడ్లపైన నిలవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే ఇటీవల అధికారులు,



కాలనీవాసులతో కలిసి పర్యటించి సమస్యలను పరిశీలించి దానికి శాశ్వత పరిష్కారానికి కోటి 89 లక్షల రూపాయల వ్యయంతో అంచనా వేయించి నిధులు మంజూరు చేయించారు. ఫార్చ్యున్ ఎన్క్లేవ్ నుండి హరిప్రియ కాలనీ మీదుగా నాగిరెడ్డి కుంటకు చేరుకునే విధంగా ఈరోజు బాక్స్ డ్రెన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్చ్యున్ ఎన్ క్లేవ్ కాలనీవాసులు గౌతమ్, వినోద్ గౌడ్, సీతారామరాజు, సోమోజీ, భుజంగరావు ,సంతోష్, రవికాంత్, పిట్టల శీను బిఆర్ఎస్ పార్టీ నాయకులు డోలి రమేష్, లడ్డు, నరేందర్ రెడ్డి, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, హనుమాన్ చారి, తిరుపతయ్య, సతీష్, మల్లేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జూన్ 9(సాక్ష్యం న్యూస్ ) :
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ



గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వీటి పట్ల అవగాహన కల్పించాలని, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా తరగతి గదులతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కన్నారావుపేట,నందిగామలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ అనురాధ, తహసిల్దార్, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గీసుకొండలో వృద్ధురాలి దారుణ హత్య

వరంగల్ జూన్ 9 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలో ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. పోలీసుల వివరాల ప్రకారం.. స్తంభంపల్లికి చెందిన స్వరూప(65)కు కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కొడుకు హన్మకొండలో నివాసం ఉంటుండగా తల్లి ఒంటరిగా స్వగ్రామంలో ఉంటోంది. ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు స్వరూప ఇంట్లోకి చొరబడి తలపై కొట్టి హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.



## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి :ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ జూన్ 9 (సాక్ష్యం న్యూస్):
కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి, బాపూజీ నగర్లోని శ్రీ పోచమ్మ దేవాలయం 15 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్. అమ్మవారికి ప్రత్యేక



పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని శ్రీగణేష్ హామి ఇచ్చారు. ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించడం పాటు అర్చకులు ఆయనకు ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు ఎమ్మెల్యే వినతి

మల్కాజ్గిరి జూన్ 9 (సాక్ష్యం న్యూస్)
మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న



గౌతమ్ నగర్ డివిజన్, మల్కాజ్గిరి, మౌలాలి, నేరేడ్మెట్, ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక్ నగర్, వెంకటాపురం, ఆల్వాల్, మచ్చ బొల్లారం డివిజన్ లలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహిళా సునీత రాము యాదవ్, మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నరేందర్, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధి రాములు,కిట్టు, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

సాక్ష్యం న్యూస్, సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి బూత్ స్థాయి అధికారులకు బీఎల్ఓ గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి







చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్–2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ పీ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ మాధురి డి పి ఒ సాయిబాబారెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూముల్లో ఉద్యాన పంటలు సాగుచేయాలి

### ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలు చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 9 జూన్:
సోమవారం సమీకృత కలెక్టరేట్




కార్యాలయంలో ప్రజావాణి సమావేశ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ, భూగర్భ జల శాఖ జిల్లా అటవీ శాఖ వివిధ శాఖల అధికారులతో సౌరగిరి జల వికాసం పథకంపై కలెక్టర్ సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా మెదక్ జిల్లాలో 18 మండలాల్లో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలుకు ఎంపిక చేసిందని అన్నారు. 2025–26 సంవత్సరమునకు గాను 85 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. , సంగారెడ్డి, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలకు నోడల్ జిల్లాగా మెదక్ జిల్లాగా మెదక్ ఎంపిక అయిందన్నారు. ఆర్వోఎఫ్ఆర్ ( రోఫర్ ) పట్టా ఉన్నపోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వల్ల గిరిజనులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ . ఈ భూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో బోరు బావులను త్రవ్వించి, సౌర విద్యుత్



సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు. తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉ ద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని, డ్రిప్ పైపులను, స్పింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క)**

**పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి**

**జూన్ 12 న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 9 జూన్ :
తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి డిపిఓ యాదయ్య,సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా



సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉ త్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉ పాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు .. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ : కొమ్మూరి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో సోమవారం రోజున గ్రామాలలో మరియు జనగామ మండలం గోపరాజు పల్లి , పసరమడ్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లుల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విచ్చేసి శంకుస్థాపన చేసి



పోచన్న పేట,గోపాల్ నగర్, చిన్న రాంచర్ల, బచ్చన్నపేట, ఆలింపూర్ లబ్ధిదారుల ముగ్గులు పోసే కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ గురించి, ప్రజా పాలన లో పేద ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఉద్దేశించి పలు అంశాలు మాట్లాడి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, బచ్చన్నపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మసూద్,బాలకృష్ణ గౌడ్, మల్లారెడ్డి ,అల్వాల ఎల్లయ్య, పోచన్న,రవీందర్ రెడ్డి, విద్యనాథ్ ,బాలరాజ్,భాస్కర్, సిద్దులు,గౌస్,రహీమ్,బాబు, రమేష్,రాజు,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, జనగామ మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగాల మల్లారెడ్డి ,బక్క శ్రీనివాస్ ,శివరాత్రికుమార్,ప్రధాన కార్యదర్శి గజే అనిల్,మల్లేష్,రవి, జనార్ధన్,జనగామ ,బచ్చన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, ఎద్దు హరీష్,వివిధమండలాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్,సందీప్, హరికృష్ణ,రఘు,కరుణాకర్, వెంకటరామిరెడ్డి,అరవింద్,రాజేష్, రాజు,నరేష్, జగన్,భాస్కర్, వెంకట్,మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మి, విజయ, నర్సమ్మ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత జట్టు ముమ్మర సాధన

## ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటన
## జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా తొలి టెస్ట్

ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు తెరలేవనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్టార్ ఆటగాళ్లు లేకుండా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు ఎలా ఆడుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇంగ్లండ్ గడ్డపై విజయం సాధించాలంటే.. భారత జట్టు ఏం చేయాలనే విషయాలను మాజీ క్రికెటర్లు సూచించారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న చతేశ్వర్ పుజారా, ఇర్ఫాన్ పఠాన్, ఆశిష్ నెహ్రా, మైకేల్ వాన్.. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విలువైన సలహాలు ఇచ్చారు. ఇంగ్లండ్ పరిస్థితులకు తగ్గట్లు ఆడాలని సూచించారు. స్టార్ ఆటగాళ్ల రిటైర్మెంట్‌తో భారత జట్టు సంధి దశను ఎదుర్కొంటుందని, జట్టులోని ప్రతీ ఆటగాడు విజయం కోసం కృషి చేయాలని చతేశ్వర్ పుజారా అన్నాడు.'ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడాలి. అక్కడి కండిషన్స్‌కు తగ్గట్లు ఆడాలి. ఇంగ్లండ్ కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. చాలా ఓపికగా



ఆడాలి. ఒకరికొకరు అండగా నిలవడం చాలా ముఖ్యం. ప్రతీ ఆటగాడు ఎదురయ్యే సవాళ్లను గౌరవించి అధిగమించే ప్రయత్నం చేయాలి. ఈ పర్యటన ప్రతీ ఆటగాడికి కెరీర్‌లో ఎదగడానికి, విజయం సాధించడానికి ఒక గొప్ప అవకాశం'అని పుజారా చెప్పుకొచ్చాడు.భారత మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.'నాకు ఇంగ్లండ్ పర్యటన ఎప్పుడూ సవాల్‌గానే అనిపించేది. చాలా సరదాగా కూడా అనిపించేది. అక్కడ పరిస్థితులను అందిపుచ్చుకోవడం చాలా కీలకం. భారత ఆటగాళ్లపై పూర్తి విశ్వాసం ఉంది. బౌలింగ్ విభాగంలో స్థిరత్వంతో పాటు అనుభవం ఉంది.'అని నెహ్రా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటన శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టుకు కఠిన సవాలేనని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. 'ఇంగ్లీష్ కండిషన్స్ ఆటగాడి నైపుణ్యానికి పరీక్షగా నిలుస్తాయి. స్వింగ్, సీమ్ కండిషన్స్ భారత ఆటగాళ్లకు సవాల్‌గా ఉంటాయి. కండిషన్స్‌కు తగ్గట్లు ఆడితే ఇంగ్లండ్‌ను ఓడించి అందర్నీ ఆశ్చర్యపరచవచ్చు.'అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ మాట్లాడుతూ.. శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ప్రకటించడం సాహసోపేత నిర్ణయమన్నాడు. 'భారత టెస్ట్ క్రికెట్‌లో ఓ శకం ముగిసింది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో మరో శకం మొదలవ్వనుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా బాధ్యతలు అప్పజెప్పారు. రోహిత్, కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్ల రిటైర్మెంట్ తర్వాత యువ ప్లేయర్‌ను సారథిగా ఎంపిక చేయడం సాహసోపేత నిర్ణయం. ఈ పర్యటనలో శుభ్‌మన్ గిల్ నిరూపించుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా అతను విదేశీ గడ్డపై పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. అతనికి ఈ తపన ఉంది. ఈ జట్టుకు రిషభ్ పంత్ రూపంలో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతను తనదైన ముద్రవేయడానికి ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఇంగ్లండ్ పర్యటన భారత టెస్ట్ క్రికెట్‌లో తదుపరి తరానికి గొప్ప నాంది కావచ్చు. యువ ఆటగాళ్లు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.'అని మైకేల్ వాన్ చెప్పుకొచ్చాడు.



# మహిళా అంపైర్‌పై రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం

అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకున్న రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం లీగ్ క్రికెట్ ఆడుతున్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ డిండిగల్ డ్రాగన్స్ జట్టుకు కెప్టెన్ గా ఉన్నాడు. ఒక మ్యాచ్ సందర్భంగా అశ్విన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతన్ని ఎల్బీడబ్ల్యూగా ప్రకటించిన మహిళా అంపైర్ పై సీరియస్ అయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన అశ్వినేనా అని అభిమానులు సైతం షాకవుతున్నారు.. స్టార్ స్పోర్ట్స్ తమిళ్ ఈ వీడియోను షేర్ చేసింది. అశ్విన్ అంపైర్ పై కోపంగా ఉన్నట్లు వీడియోలోలో స్పష్టంగా కనిపిస్తోంది, ఎందుకంటే అంపైర్ తనను ఎల్బీడబ్ల్యూగా అవుట్ ఇచ్చారు. అశ్విన్ సీరియస్ గా ఉన్న వీడియోపై అభిమానులు విభిన్నంగా స్పందిస్తున్నారు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ లో డిండిగల్ డ్రాగన్స్, ఐడ్రీమ్ తిరుపూర్ తమిజాన్స్ మధ్య ఆదివారం నాడు మ్యాచ్ జరిగింది. గ్రూప్ స్టేజ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో అశ్విన్ ఓపెనర్ గా బ్యాటింగ్ కు వచ్చాడు. అయితే అశ్విన్ సాధారణంగా లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తాడు, కానీ ఈ మ్యాచ్ లో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అతను 11 బంతుల్లో 18 పరుగులు చేసి ఔటయ్యాడు. కానీ తాను ఔటైన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. అశ్విన్ ఈ బంతిని స్వీప్ చేయాలనుకున్నాడు, కానీ బంతి మిస్ అయి ప్యాడ్లకు తగిలింది. దాంతో అంపైర్ అశ్విన్ ను ఎల్బీడబ్ల్యూ ఔట్‌గా ప్రకటించారు. అశ్విన్ వెంటనే అంపైర్ దగ్గరకు వెళ్లి ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు. అంపైర్ అతని మాటలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు.

# లార్డ్స్‌లో ఆసీస్‌కు ఘోర అవమానం..

ద

ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్స్‌కు ముందు అనూహ్యంగా ఓ వివాదం చెలరేగింది. ఫైనల్ మ్యాచ్‌కు వేదికైన చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో శిక్షణ తీసుకునేందుకు ఫైనలిస్ట్ ఆస్ట్రేలియా జట్టుకు శనివారం అనుమతి నిరాకరించడం, అదే సమయంలో భారత జట్టు అక్కడ ప్రాక్టీస్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఈ టైటిల్ పోరు జూన్ 11 నుంచి లార్డ్స్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ కీలక మ్యాచ్ కోసం సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు శనివారం, జూన్ 8న లార్డ్స్‌లో శిక్షణా సెషన్‌ను ప్లాన్ చేసుకుంది. అయితే, మైదానం అందుబాటులో లేదని, వారికి అనుమతి నిరాకరించినట్లు ఆస్ట్రేలియా మీడియా "ఫాక్స్ క్రికెట్" కథనాన్ని ప్రచురించింది. అదే సమయంలో, ఇంగ్లండ్‌తో జరగబోయే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం అక్కడికి చేరుకున్న భారత జట్టు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించడం వివాదానికి ఆజ్యం పోసింది. వాస్తవానికి, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత్ భాగం కాదు. ఇంగ్లండ్‌తో భారత్ ఆడబోయే సిరీస్‌లోని మూడో టెస్టు జులై 10న లార్డ్స్‌లో జరగాల్సి ఉంది. ఫైనల్ ఆడనున్న జట్టును కాదని, సంబంధం లేని జట్టుకు ప్రాధాన్యత ఇవ్వడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిణామంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లు శిక్షణ కోసం లండన్‌లోని బెక్స్‌హామ్‌కు మూడు గంటల పాటు ప్రయాణించాల్సి వచ్చింది. ఇది ఆసీస్ శిబిరంలో తీవ్ర అసంతృప్తికి కారణమైనట్లు తెలుస్తోంది. ఫైనల్ ఆడనున్న తమ జట్టును కాదని, భారత జట్టుకు ఎలా అనుమతిస్తారని ఆస్ట్రేలియా మీడియా, మాజీ క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (%బీజజX%) ప్రభావానికి ఇది నిదర్శనమని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఈ విషయాన్ని పెద్దదిగా చేయలేదు. గతంలో యాషెస్ సిరీస్ సందర్భంగా లార్డ్స్‌లో తమకు ఎదురైన చేదు అనుభవాలతో పోలిస్తే ఈసారి అంతా ప్రశాంతంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు ఆస్ట్రేలియా జట్టుకు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేసేందుకు అనుమతి లభించినప్పటికీ, ఒక రోజు ముందు జరిగిన ఈ సంఘటన మాత్రం వివాదాన్ని చల్లార్చలేకపోయింది. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ లేదా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మొత్తంమీద, ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ముఖ్యమైన మ్యాచ్‌కు ముందు ఇలాంటి వివాదం చోటుచేసుకోవడం క్రీడా స్ఫూర్తికే విఘాతమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# మాది ఇప్పుడు పూర్తిగా భిన్నమైన జట్టు

## ఆసీస్ బౌలింగ్‌ను ఎదుర్కొనడం సవాలుగా ఉన్నా
## దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్

దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడేందుకు ముందు, గతంలో జట్టు ఎదుర్కొన్న వైఫల్యాల వల్ల ఎలాంటి మానసిక భారం దక్షిణాఫ్రికా జట్టుపై ఉండదని స్పష్టంగా వెల్లడించాడు. గత సంవత్సరం బార్బడోస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు భారత జట్టితో తలపడినప్పుడు గెలవడానికి కేవలం 30 పరుగులు అవసరం, 30 బంతులు మిగిలి ఉండగా, ఆరు వికెట్లు చేతిలో ఉన్నా అద్భుతమైన స్థాయిలో ఓడిపోయింది. ఆ ఓటమి చాలా మంది అభిమానుల హృదయాలను పిండేసింది. అయితే, అప్పటి జట్టు కంటే ఇప్పటి రెడ్-బాల్ జట్టు భిన్నమని, టెంబా బావుమా నేతృత్వంలోని ఈ జట్టులో తాను ఒక భాగమని, గత ఘటనలను తాము పాతిపెట్టామని మార్క్రామ్ ప్రకటించాడు.లార్డ్స్ వేదికగా విలేకరులతో మాట్లాడిన మార్క్రామ్, "ఈ జట్టు కొంచెం భిన్నంగా ఉ



ంటుంది. మునుపటి సంఘటనల్లో భాగమైన మాలో కొద్దిమంది మాత్రమే మిగిలారు. మేము ఒకరితో ఒకరు చర్చించుకొని, ఆ అనుభవాలను పాతిపెట్టి, మంచి పాఠాలు నేర్చుకున్నాం. ఇప్పుడు మళ్లీ అలాంటి అవకాశాన్ని దక్కించుకోవడం ఎంతో ఉత్సాహాన్నిస్తుంది" అని అన్నారు. బుధవారం ప్రారంభమయ్యే ఫైనల్‌లో ఓపెనర్‌గా బలమైన ఆస్ట్రేలియా బౌలింగ్ లైనప్‌ను ఎదుర్కోవడం తనకు సవాలుగా మారుతుందని పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికా పేస్ దాడికి నాయకత్వం వహిస్తున్న కగిసో రబాడాతో పాటు ఉన్న బలమైన బౌలింగ్ దళంపై మార్క్రామ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. "బ్యాటింగ్ ప్రారంభించినప్పుడు జట్టుకు మంచి ఆరంభాన్ని ఇవ్వాలన్న బాధ్యత ఉంటుంది. అదే మమ్మల్ని ప్రేరేపిస్తుంది. ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కొనడం కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపించినా, బ్యాట్స్‌మన్‌గా అది మాకు ఎంతో ఉపయోగపడుతుంది" అని చెప్పారు.దక్షిణాఫ్రికా వరుసగా ఏడు టెస్టు విజయాలతో ఫైనల్‌కు అర్హత సాధించింది. చాలా వరకూ రెండు మ్యాచ్‌ల సిరీస్‌లే ఆడినందున, మొదటి మ్యాచ్ నుంచే విజయం కోసం ప్రయత్నించాల్సి వచ్చిందని మార్క్రామ్ తెలిపాడు. "ఇలాంటి సిరీస్‌ల్లో మీరు నెమ్మదిగా ఆరంభించలేరు. మొదటి రోజు నుంచే ముందంజ వేయాల్సిన అవసరం ఉంది" అని చెప్పారు. 45 టెస్టుల్లో అనుభవం కలిగి ఉన్న 30 ఏళ్ల మార్క్రామ్, లార్డ్స్ వేదికపై ఫైనల్ ఆడే అవకాశాన్ని ఎంతో ప్రత్యేకంగా భావిస్తున్నాడు. "ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడటం ఒక ప్రత్యేక అనుభూతి. పైగా అది ఫైనల్ కావడం మరింత విశిష్టతను ఇస్తుంది. లార్డ్స్ అనే మైదానం ఎంతో చరిత్ర కలిగిన స్థలం. ఇక్కడ ఎన్నో గొప్ప ఆటగాళ్లు ఆడారు. వారి లాంటి స్థలంలో ఆడే అవకాశం దక్కడం గర్వంగా అనిపిస్తుంది" అని అన్నారు.

ఇలా దక్షిణాఫ్రికా జట్టు %ఔజ% ఫైనల్‌కు పూర్తి ఉత్సాహంతో, గత నెగెటివ్ అనుభవాలను పక్కనపెట్టి లార్డ్స్‌లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉంది.

# చాహల్ ఫ్రాక్చర్స్‌తో ఐపీఎల్ ఆడాడు

## ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు %=జబీ% వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత %=జబీ xగూ% ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ %=జీ% మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో %xగూ% నుంచి ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో



కనిపించింది..ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో %=జీ% మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.'మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు %=జబీ%, అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్..?

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ ఆ జట్టును వీడనున్నాడా? చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంజూ శాంసన్ షేర్ చేసిన పోస్ట్ ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ ముగియడంతో సతీమణి చారులత రమేష్‌తో కలిసి సంజూ విదేశాల్లో పర్యటిస్తున్నాడు. అయితే తన భార్య చారులతతో కలిసి రోడ్డు దాటుతున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న సంజూశాంసన్.. ఈ పోస్ట్‌కు 'వెళ్లాల్సిన సమయం వచ్చింది'అనే క్యాప్షన్



ఇచ్చాడు. ఈ ఫొటోలో సంజూ శాంసన్ పసుపు(ఎల్లో) లైన్ ధాటుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్తున్నాని సంజూ శాంసన్ హింట్ ఇచ్చాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌తో సంజూ శాంసన్‌కు విభేదాలు తలెత్తాయనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ద్రవిడ్ ఖండించనప్పటికీ.. టీమ్ కీలక సమావేశాలకు సంజూ శాంసన్ దూరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

ఈ క్రమంలోనే సంజూ తాజా పోస్ట్‌పై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్ వచ్చేందుకు సమయం ఆసన్నమైందని కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ధోనీ ఆడటంపై సందేహం నెలకొంది. రిటైర్మెంట్‌పై ఎలాంటి ప్రకటన చేయని ధోనీ త్వరలోనే తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ ధోనీకి బ్యాకప్‌గా ఉర్విల్ పటేల్ అనే యువ వికెట్ కీపర్‌ను తీసుకుంది. కానీ సంజూ శాంసన్‌ను వస్తానంటే ధోనీకి సరైన రిప్లేస్‌మెంట్ అతడేనని సీఎస్‌కే మేనేజ్‌మెంట్ భావిస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సంజూ సీఎస్‌కేలోకి రావాలని కోరుకుంటున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో గాయం కారణంగా సంజూ శాంసన్ 9 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 35.62 సగటు, 140.39 స్ట్రైక్‌రేట్‌తో 285 పరుగులు చేసాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున 4000 పరుగులు చేసిన తొలి ఆటగాడిగా సంజూ రికార్డ్ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 41 పరుగులు చేసి ఈ ఫీట్ సాధించాడు. గాయం కారణంగా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ మాత్రమే చేసిన సంజూ శాంసన్.. కొన్ని మ్యాచ్‌ల్లోనే జట్టును నడిపించాడు. ఎక్కువ మ్యాచ్‌ల్లో రియాన్ పరాగ్ రాజస్థాన్ రాయల్స్‌కు సారథ్యం వహించాడు.

# జూన్ 14న హైటెక్స్ వేదికగా అంగరంగవైభవంగా జరగనున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక

కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల



ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్స ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జూన్ 14న అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించ దానికి సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోవడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబో తున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడి గారు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు గారు, అత్యంత ఘనంగా జరిపిం చడానికి తగు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోక మంతా తరలి రాబోతున్నారు. తప్పకుండా జూన్ 14న హైటెక్స్ వేదిక తారళ తళుకులతో ప్రకాశవంతం కాబోతుంది.

# అక్కినేని అఖిల్ పెళ్లి వేడుకలకు హాజరైన ప్రముఖులు.














## ఈ నెల 11న హీరో నితిన్, డైరెక్టర్ శ్రీరామ్ వేణు, నిర్మాత దిల్ రాజు కాంబినేషన్ క్రేజీ మూవీ "తమ్ముడు" ట్రైలర్ రిలీజ్, జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ



చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు "తమ్ముడు" సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు క్రియేటివ్ గా, ఎంటర్ టైనింగ్ వీడియోతో తెలిపారు.

"తమ్ముడు" మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందు వల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్ ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్ వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వసిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దీత్య తాము చెప్పడం వల్లే "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్లు గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి 'మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి.' అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది.

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో "తమ్ముడు" సినిమా వస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ను "తమ్ముడు" సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు.

## ప్రముఖ కమెడియన్ అలీ క్లాప్ తో లాంఛనంగా ప్రారంభమైన "చండీ దుర్గమా" సినిమా

మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో పాటు నూతన నటీనటులను పరిచయం చేస్తూ హెచ్ బి జె క్రియేషన్స్, మదర్ అండ్ ఫాదర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమా చండీ దుర్గమా. ఈ సినిమాకు జయశ్రీ వెల్ది నిర్మాత. ఒలి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మైను ఖాన్ ఎండీ దర్శకత్వం వహిస్తున్నారు. చండీ దుర్గమా సినిమా పూజా కార్యక్రమాలతో ఈ రోజు హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కమెడియన్ అలీ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కెమెరా స్విచ్ ఆన్ నటుడు చిట్టి చేయగా, ముహూర్తపు సన్నివేశానికి రఘు కారుమంచి దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా.....

ప్రముఖ కమెడియన్ అలీ మాట్లాడుతూ – చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా రావడం సంతోషంగా ఉంది. అమ్మవారి కథతో వస్తున్న సినిమా కాబట్టి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుం టోంది. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలి. ప్రొడ్యూసర్ జయశ్రీ గారికి, డైరెక్టర్ మైను ఖాన్ తో సహా టీమ్ అందరికీ మంచిపేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

డైరెక్టర్ మైను ఖాన్. ఎండీ. మాట్లాడుతూ – ఈ రోజు మా చండీ దుర్గమా చిత్ర ప్రారంభో



త్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి క్లాప్ కొట్టిన అలీ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. రఘు కారుమంచి, చిట్టి కూడా మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. ఇటీవల అమ్మవారి నేపథ్యంగా సినిమాలు రూపొందడం లేదు. సౌందర్య గారి అమ్మోరు, విజయశాంతి గారి చండీ సినిమా తర్వాత అమ్మవారి కథతో సినిమా రాలేదు. ఇప్పటి ట్రెండ్ కు అనుగుణంగా, ఈతరం ప్రేక్షకులకు నచ్చేలా డార్క్ థీమ్ లో సరికొత్త స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్ తో చండీ దుర్గమా చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం థియేటర్స్ కు ప్రేక్షకులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో థియేటర్స్ కు ఆడియెన్స్ ను రప్పించేలా చండీ దుర్గమా సినిమా మేకింగ్ ను డిజైన్ చేస్తున్నాం. కో ప్రొడ్యూసర్ ఒలీ గారు చెప్పిన ఒక పాయింట్ ఆధారంగా ఈ చిత్ర కథను నేను రాశాను. ఇటీవల కాలంలో ఇలాంటి కాన్సెప్ట్ రాలేదు. చండీ దుర్గమా సినిమా ఒక మాస్టర్ పీస్ అవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

నిర్మాత జయశ్రీ వెల్ది మాట్లాడుతూ – అమ్మవారి నేపథ్యంతో ఒక మంచి కథతో చండీ దుర్గమా సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. మన తెలుగు ఆడియెన్స్ అమ్మవారి నేపథ్యంగా వచ్చిన చిత్రాలను ఎంతో ఆదరించారు. మా సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇస్తారని ఆశిస్తున్నాం. హై క్వాలిటీ మేకింగ్ తో మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులు, ప్రతిభ గల కొత్త నటీన టులతో చండీ దుర్గమా సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.

సినిమాటోగ్రాఫర్ వైఎస్ కృష్ణ మాట్లాడుతూ – చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మా మూవీని విజువల్స్ పరంగా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని నమ్ముతున్నాం. అన్నారు.

నటుడు చిట్టి మాట్లాడుతూ – చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా వచ్చి క్లాప్ ఇచ్చిన మా స్నేహితుడు అలీ గారికి థ్యాంక్స్. మైను ఖాన్ మంచి విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనతో నేను గతంలో ఓ చిత్రానికి పనిచేశాను. ఈ చిత్రాన్ని అందరికీ నచ్చేలా రూపొందించబోతున్నాడు. నిర్మాత జయశ్రీ గారికి, కో ప్రొడ్యూసర్ ఒలి గారికి మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. నటుడు రఘు కారుమంచి మాట్లాడుతూ – చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. ఈ సినిమాతో డైరెక్టర్ మైను ఖాన్, నిర్మాత జయశ్రీ గారు మంచి విజయాన్ని దక్కించుకోవాలని కోరుతున్నా. టీమ్ లోని అందరికి నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. చండీ దుర్గమా తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండే మూవీ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. కో ప్రొడ్యూసర్ ఒలి మాట్లాడుతూ – థ్రిల్లింగ్ కాన్సెప్ట్ తో చండీ దుర్గమా చిత్రాన్ని నిర్మిస్తున్నాం. సరికొత్త స్క్రీన్ ప్లేను ఈ చిత్రంలో చూస్తారు. మా డైరెక్టర్ మైను ఖాన్ సినిమాను బాగా రూపొందిస్తాడనే నమ్మకం ఉంది. మీ అందరి సపోర్ట్ ఇలాగే ఉంటుందని ఆశిస్తున్నాం. అన్నారు.

# నెట్టింట పాపులర్.. మన సీత

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ– ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు– స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.

## 'బ్రోకోడ్' చిత్రంతో హీరోగా, నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న స్టార్ హీరో రవి మోహన్

కోలీవుడ్‌లో రవి మోహన్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. ఇన్నేళ్లు హీరోగా అందరినీ మెప్పించిన రవి మోహన్ ఇకపై నిర్మాతగానూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఆయన హీరోగా, నిర్మాతగా రానున్న 'బ్రోకోడ్' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ప్రకటించారు. 'డిక్కిలూనా', 'వడక్కుపట్టి రామసామి' వంటి చిత్రాలతో ప్రసిద్ధి చెందిన కార్తీక్ యోగి దర్శకత్వంలో ఈ 'బ్రోకోడ్' రానుంది. నలుగురు ప్రముఖ మహిళా నటులతో పాటు ప్రముఖ నటుడు ఎస్.జె. సూర్య కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు.

పోర్ తోజిల్ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించిన



కలైసెల్వన్ శివాజీ, యానిమల్, అర్జున్ రెడ్డి వంటి విజయాలను అందించిన హర్షవర్ధన్ ఈ ప్రాజెక్ట్ కోసం పని చేయనున్నారు. ఎడిటర్‌గా ప్రదీప్ ఇ. రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎ. రాజేష్ వ్యవహ రించనున్నారు. స్లాప్ స్టిక్ కామెడీ అంశాలతో కూడిన వినోదాత్మక ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని నటుడు రవి మోహన్ స్వయంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ గురించి దర్శకుడు కార్తీక్ యోగి మాట్లాడుతూ.. 'నేను రవి మోహన్‌కి కథ చెప్పినప్పుడు ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. ఆయన ఈ కథను పూర్తిగా ఆస్వాదించారు. కథ విన్న వెంటనే దానిని నిర్మించడా నికి ముందుకు వచ్చారు. ఈ చిత్రంలో స్లాప్ స్టిక్ హాస్యం అధికంగా ఉంటుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా రూపొందిస్తు న్నామ'ని అన్నారు. నలుగురు ప్రముఖ మహిళా నటీనటుల గురించి అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఈ చిత్రం షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానుంది. రవి మోహన్ ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న 'పరాశక్తి', గణేష్ కె. బాబు డైరెక్ట్ చేస్తున్న 'కరాటే బాబు' చిత్రాలలో కూడా నటిస్తున్నారు.

## గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని నందమూరి ప్రజెంట్స్ #BB4 అఖండ 2: తాండవం ఫస్ట్ లుక్ & టీజర్ జూన్ 9న రిలీజ్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై–ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు.

తాజాగా కర్స్ డబుల్ అప్‌డేట్‌లతో సర్ప్రైజ్ చేశారు. అఖండ 2 ఫస్ట్ లుక్, టీజర్ జూన్ 9న, బాలకృష్ణ పుట్టినరోజుకు ఒక రోజు ముందు విడుదల కానున్నాయి. ఈ పోస్టర్‌లో నంది, డమరుకంతో కూడిన త్రిశూలం కనిపిస్తుంది, దాని నేపథ్యంలో విశ్వ దిక్సూచి ఉంటుంది. ఇది NBK పుట్టినరోజుకు డబుల్ ట్రీట్ అవుతుంది. ఈ పోస్టర్ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేస్తోంది. సినిమా షూటింగ్ షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తుంది. డైనమిక్ ఆది పినిశెట్టి ఇంటెన్స్ పాత్రని పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది.

సంగీత సంచలనం S థమన్ సంగీతం అందిస్తున్నారు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ C రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు. ఎడిటర్ తమ్మిరాజు. AS ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. దసరా కానుకగా సెప్టెంబర్ 25న అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756